


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఆదిలాబాద్

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్

శుక్రవారం 30 జనవరి 2026 పేజీ లు 03


# నామినేషన్ ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలి

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

మున్సిపల్ ఎన్నికలలో భాగంగా నామినేషన్ ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జి.అన్వేష్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్ లతో కలిసి సందర్శించి నామినేషన్ల ప్రక్రియ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ నామినేషన్ల ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని, రిటర్నింగ్ అధికారులు నామినేషన్ల స్వీకరణలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ నెల 30వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని, మంచిర్యాల మున్సిపల్



కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్లకు సంబంధించి అభ్యర్థుల నుండి నామినేషన్లు స్వీకరించేందుకు చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. అభ్యర్థుల నామినేషన్ పత్రాలను ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి నిర్ణీత సమయంలోగా స్వీకరించాలని, 30వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా నామినేషన్ స్వీకరణ కేంద్రంలో ఉన్న వారి నుండి నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని, సమయం ముగిసిన తర్వాత వచ్చిన వారిని అనుమతించడం జరగదని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ కొరకు టేబుళ్లు ఏర్పాటు చేయడం జరిగిందని, నామినేషన్ దరఖాస్తులు నింపడం, జతపరచవలసిన పత్రాలు, ఇతర వివరాల కొరకు హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. నామినేషన్ దరఖాస్తులు పూర్తి చేసిన అభ్యర్థులు హెల్ప్ డెస్క్ వద్ద పరిశీలించుకుని సరైన నామినేషన్లు దాఖలు చేయాలని తెలిపారు. 31వ తేదీన నామినేషన్లు పరిశీలించి అర్హత గల అభ్యర్థుల జాబితా ప్రకటన, ఫిబ్రవరి 1వ తేదీన నామినేషన్లపై



అభ్యంతరాలు, ఫిర్యాదుల స్వీకరణ, 2వ తేదీన అభ్యంతరాలు, ఫిర్యాదుల పరిష్కారం, 3వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ అనంతరం పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా ప్రకటన జరుగుతుందని తెలిపారు. ఫిబ్రవరి 11వ తేదీన పోలింగ్, 12వ తేదీన రీపోలింగ్ (ఏమైనా ఉన్నట్లయితే), 13వ ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టి గెలుపొందిన అభ్యర్థుల ప్రకటన జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ నం.08736-250501 ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికల సంబంధించిన సమాచారం, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన పై ఫిర్యాదుల కొరకు సంప్రదించవచ్చని తెలిపారు. జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---

**మున్సిపల్ ఎన్నికలను పారదర్శకంగా**

# నిర్వహిస్తాం

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**

**నిర్మల్ ప్రతినిధి జనవరి 29, సూర్య మేజర్ న్యూస్**

మున్సిపల్ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల నిర్వహణపై గురువారం, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత



అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికలను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా పూర్తి చేస్తామని వెల్లడించారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతుందని అన్నారు. వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఎన్నికల గూర్చి అవసరమైన సమాచారం ఎప్పటికప్పుడు అందిస్తూ ఉంటామని పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణపై వారికి ఏమైనా సందేహాలు ఉన్నాయేమో అని అడిగారు. ఎటువంటి సందేహాలు ఉన్న తమను సంప్రదించవచ్చునని వివరించారు. ఎన్నికల ప్రక్రియను మొత్తం సజావుగా పూర్తి చేసేందుకు అన్ని రాజకీయ పార్టీల సహకారం అవసరమని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు శ్రావణ్ రెడ్డి, మజార్, ఇంతియాజ్, సిరికొండ రమేష్, గంగ్రత్ రమేష్, హైదర్, నరేష్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

---

# గ్రామ సమస్యలపై ప్రత్యేక దృష్టి

**దస్తురాబాద్, జనవరి 29 , సూర్య మేజర్ న్యూస్ :**

గ్రామ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నాట్లు దస్తురాబాద్ గ్రామ సర్పంచి వడ్డెల్లి గోపాల్ అన్నారు మండల కేంద్రంలోని స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచి అధ్యక్షతన గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భాంగ గ్రామంలోని నెలకొన్న సమస్యలైన త్రాగు నీరుపై, ఇందిరమ్మ ఇండ్లపై చర్చించి తీర్మాణించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచి మల్లవ్వ, వార్డు సభ్యులు, హౌసింగ్ ఏఈ శివ, పంచాయతీ కార్యదర్శి శేఖర్, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు..



---

# నామినేషన్ ప్రక్రియలో జాగ్రత్తగా వ్యవహరించాలి

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్**



మంచిర్యాల,జనవరి 29,సూర్య మేజర్ న్యూస్ :

2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా నామినేషన్ల ప్రక్రియలో జాగ్రత్తగా వ్యవహరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లాలోని లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలోని పాత మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని మండల తహసీల్దార్ దిలీప్ కుమార్, మున్సిపల్ కమిషనర్ విజయ్ కుమార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి సరోజ లతో కలిసి సందర్శించి నామినేషన్ల ప్రక్రియ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా ఈ నెల 30వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని, లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలోని 15 వార్డులకు సంబంధించి అభ్యర్థుల నుండి నామినేషన్లు స్వీకరించేందుకు చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. అభ్యర్థుల నామినేషన్ పత్రాలను ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి నిర్ణీత సమయంలోగా స్వీకరించాలని, 30వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా నామినేషన్ స్వీకరణ కేంద్రంలో ఉన్నవారి నుండి నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని, సమయం ముగిసిన తర్వాత వచ్చిన వారి నుండి స్వీకరించడం జరగదని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ కొరకు టేబుళ్లు ఏర్పాటు చేయడం జరిగిందని, 100 మీటర్ల నిబంధన అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్ దరఖాస్తులు నింపడం, జతపరచవలసిన పత్రాలు, ఇతర వివరాల కొరకు హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. 31వ తేదీన నామినేషన్లు పరిశీలించి అర్హత గల అభ్యర్థుల జాబితా ప్రకటన, ఫిబ్రవరి 1వ తేదీన నామినేషన్లపై అభ్యంతరాలు, ఫిర్యాదుల స్వీకరణ, 2వ తేదీన అభ్యంతరాలు, ఫిర్యాదుల పరిష్కారం, 3వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ అనంతరం పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా ప్రకటన జరుగుతుందని తెలిపారు. ఫిబ్రవరి 11వ తేదీన పోలింగ్, 12వ తేదీన రీపోలింగ్ (ఏమైనా ఉన్నట్లయితే), 13వ ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టి గెలుపొందిన అభ్యర్థుల ప్రకటన జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ నం.08736-250501 ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికల సంబంధించిన సమాచారం, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన పై ఫిర్యాదుల కొరకు సంప్రదించవచ్చని తెలిపారు. జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గద్దెలపైకి చేరిన సమ్మక్క, సారలమ్మ

**పెంచికల్ పేట్, జనవరి 29,సూర్య మేజర్ న్యూస్:**

తెలంగాణలోని ప్రసిద్ధ సమ్మక్క సారమ్మ జాతరలో భాగంగా పెంచికల్ పేట్ గ్రామంలో గురువారం అద్భుత అంగరంగ వైభవంగా కార్యక్రమాలు



జరిగాయి. మేళ తాళాలు, డప్పు వైద్యాలు, ఆట పాటలతో సమ్మక్క సారక్క తల్లిని గద్దెలపై ప్రతిష్ఠ చేశారు. ఈ గ్రామ దేవతలైన సమ్మక్క సారమ్మలు గ్రామీణ జీవితంలో పంటలు, ఐశ్వర్యం, రక్షణకు చిహ్నాలుగా పూజించబడతారు.మండలంలోని అనేక గ్రామాల నుంచి వందలాది మంది భక్తులు సాగరసంఘట్టంగా హాజరయ్యారు. మహిళలు, పిల్లలు, యువత కూడా ఉత్సాహంగా పాల్గొన్నారు. జాతరకు విచ్చేసిన అందరికీ గ్రామస్తుల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక రైతులు, మహిళా సమూహాలు ఆహారం, పండ్లు, త్రాగునీరు స్వయంగా సమకూర్చారు.సర్పంచ్ షేక్ ఉస్మాన్ మాట్లాడుతూ, “ఈ జాతర గ్రామ ఐక్యతకు చిహ్నం. పంచాయతీ సహకారంతో రద్దీ నిర్వహణ, శుభ్రతలు నిర్వహించాం” అని తెలిపారు. మండల ఎస్సై అనిల్ కుమార్ ఆధ్వర్యంలో జాతరలో ఇలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ట్రాఫిక్, భద్రతా ఏర్పాట్లు చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు భక్తు రామచందర్, చప్పిడి రవీందర్ తదితర మండల నాయకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### చేతి పంపుకు మారమ్మత్తులు

**పెంబి, జనవరి 29,సూర్య మేజర్ న్యూస్:** పెంబి మండలంలోని తాటిగూడ గ్రామంలో చేతి పంపు పాడై అనేక రోజులుగా ఇబ్బంది పడుతుండగా గ్రామ సర్పంచ్ వనిత శ్రీనివాస్ స్పందించి ఆ చేతి పంపుకు మరమ్మతులు చేపించి



బాగుంది చేయించడం జరిగింది. వచ్చే వేసవి కాలం ద్రుష్టిలో ఉంచుకోని నీటి సమస్య పరిష్కారం అయినందుకు గ్రామస్తులు హార్షం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా సర్పంచ్ వనిత శ్రీనివాస్‌ను అభినందించారు.

### ఉత్తమ అవార్డు గ్రహీతకు ఘనసన్మానం

**లోకేశ్వరం, సూర్య మేజర్ న్యూస్**

లోకేశ్వరం మండలంలోని బామ్ని(కే) గ్రామంలో అంగన్వాడి అధ్యాపకురాలుగా పని చేస్తున్న ఫరానా గణతంత్ర దినోత్సవం సందర్భంగా



జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ చేతుల మీదుగా ఉత్తమ అంగన్వాడీ టీచర్ గా అవార్డును పొందారు. ఈ సందర్భంగా ఆమేను రామకృష్ణ విద్యాశాల య్ాజవాన్యం ఆధ్వర్యంలో అధ్యాపకులు శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.వృత్తినే మొదటి దైవంగా అంగన్వాడి కి వచ్చే పిల్లలను తన పిల్లలుగా భావించి సేవలందిస్తున్న ఆమె భవిష్యత్తులో మరిన్ని అవార్డులు పొందాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఇందులో పల్లవి స్వరూప,సునీత,శృతి,రచన,సౌజన్య,రవి,మరియు తదితరులు ఉన్నారు.

#### అనుమానాస్పదంగా మహిళ మృతి.

## హత్యేనంటున్న కుటుంబ సభ్యులు

**కాగజ్నగర్, జనవరి 29, సూర్య మేజర్ న్యూస్:**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా దహెగం మండలం లోని బోర్ల కంట గ్రామం పరిధిలోని రాళ్ళ గుడలో ఆత్మ కురి కళావతి ని గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేసి ఉంటారని. లేదా మేమంటే పడని వారెవరో హత్య చేసి ఉంటారని కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేశారు.వివరాల్లోకి వెళ్తే రాళ్ళ గూడలో నివాసముంటున్న ఆత్మకూరి కళావతి (35) సం. భర్త పేరు సంతోష్. వ్యవసాయ కూలి పనులు చేస్తూ జీవనం సాగించేవారు. మృతు రాలికి ఒక కుమారుడు. అంజన్న. కూతురు అక్షిత ఉన్నారు.మా అమ్మ చావుకు కారణం అయిన దుండగులను కటినంగా శిక్షించా లని,మా కుటుంబా నికి న్యాయం చేయాలని వారు వేడుకుంటున్నారు. కేసు నమోదు చేసుకుని విచారణ చేస్తున్నామని పూర్తి వివరాలు త్వరలో వెల్లడిస్తామని స్థానిక పోలీసులు చెప్పారు.

## సింగరేణి క్లోజర్ మైన్స్ సమీప గ్రామాలలో సామాజిక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలి

### - కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి

**అసిఫాబాద్ ప్రతినిధ,సూర్య మేజర్ న్యూస్ :**

సింగరేణి ప్రాంతాలలో క్లోజర్ మైన్స్ సమీప గ్రామాలలో సామాజిక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు. బుధవారం న్యూఢిల్లీలోని సింగరేణి భవన్ నుండి దేశంలో కోల్ మైన్స్ ఉన్న జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, కోల్ మైన్స్ అధికారులతో క్లోజర్ మైన్స్ 2025లో భాగంగా సామాజిక అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ క్లోజర్ మైన్స్ 2025 లో భాగంగా సింగరేణి 25 శాతం నిధులతో సామాజిక బాధ్యతలు భాగంగా సమీప గ్రామాలలో సామాజిక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని పేర్కొన్నారు. ఆ దిశగా ఆయా జిల్లాల కలెక్టర్లు, సింగరేణి



అధికారుల సమన్వయంతో ప్రణాళిక రూపొందించాలని, ఆయా గ్రామాలలో, త్రాగునీటి కోసం ఆర్.ఓ ప్లాంట్, బోరు బావులు, పారిశుద్ధ్య పనులు, మురుగు కాలువల నిర్మాణం, పాఠశాలలలో మౌలిక వసతుల కల్పన, ఆరోగ్య కేంద్రాలలో వసతులు, నైపుణ్యత శిక్షణ కేంద్రాల ఏర్పాటుచేసి స్థానిక యువతి యువకులకు ఉపాధి అవకాశాలు, చెట్లు పెంపకం, ఇంకుడు గుంతలు వంటి సామాజిక కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు.

జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టర్ భవన సముదాయంలో గల ఎన్ ఐ సి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ కె.హరిత, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, సింగరేణి సంస్థ గోలేటి ఏరియా జనరల్ మేనేజర్ విజయభాస్కర్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గోలేటి సింగరేణి ఏరియా పరిధిలోని క్లోజర్ మైన్స్ 2025 కార్యక్రమాలలో భాగంగా సామాజిక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు అవసరమైన కార్యచరణ రూపొందిస్తామని తెలిపారు. సింగరేణి మైండ్స్ ప్రభావిత గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకు సంబంధిత అధికారులు, సింగరేణి అధికారుల సమన్వయంతో చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోలేటి సింగరేణి సోషల్ ఫారెస్ట్ (పర్యావరణ) అధికారి సిహెచ్. హరీష్, జూనియర్ ఎస్టేట్ అధికారి రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## దాతల సహాయం కోసం ఎదురుచూపు

**పెంచికల్ పేట్,జనవరి 29, సూర్య మేజర్ న్యూస్:**

పెంచికల్ పేట్ మండలంలోని కొత్తగూడ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన గోమాస్ భారతి దేవాజీ దంపతుల కుమార్తె వర్షిత మండలం కేంద్రంలోనీ కస్తూరబా విద్యాలయంలో 10వ తరగతి



చదువుచున్నది.పాఠశాలలో ఉదయం సమయంలో అకస్మాత్తుగా పడిపోవడంతో ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు హుటాహుటిన కాగజ్ నగర్ పట్టణంలోని ప్రజా లైఫ్ కేర్ హాస్పిటల్ కు తరలించారు. వెంటనే వైద్యులు పరీక్షకించి సిటీ స్కాన్ తీసి, రక్తం గడ్డ కట్టిందని తెలిపారు. వెంటనే వైద్యులు మెదడుకు సంబందించిన ఆసుపత్రికి తరలించి శస్త్ర చికిత్స చేయవలిసి ఉందని సూచించారు. అక్కడ నుండి కరీంనగర్ ప్రతిమ హాస్పిటల్ కు తరలించి పిడియాట్రిక్ ఐసీయు నందు అడ్మిట్ చేశారు. వైద్యులు పరీక్షకించి సిటీ స్కానింగ్, సిటీ యాంజియోగ్రఫ్రి ఎమ్మారై స్కానింగ్ తీసి, మెదడుకు సంబదించిన శస్త్ర చికిత్స అవసరమని, ఐదు రోజులు అబ్జెర్వేషన్ లో ఉంచామని తెలిపారు. చికిత్సకు సంబంధించి రోజు వారి ఖర్చుల నిమిత్తం 50 వేలకు మించి వస్తుందని వైద్యులు తెలుపడంతో నిరుపేద కుటుంబం తీవ్ర ఇబ్బందులు పడుతున్నందున శస్త్ర చికిత్సకు ప్రభుత్వం, సహాయము చేయు దాతలు తోచిన సహాయం చేసి మానవతా దృక్పథంతో మా కుమార్తెను ఆదుకోని కాపాడాలని, అప్పన్న హస్తంకోసం ఈ ఫోన్ నంబర్ కు 6281703205, 6304398075 సహాయం అందించాలని కోరుతూ ఎదురుచూస్తున్నా వర్షిత వారి కుటుంబికులు వేడుకొంటున్నారు. ఇట్టి విషయం పై కస్తూరిబా విద్యాలయం ఎస్ఓ కవితను వివరణ కోరగా స్టడీ టైంలో ఒకేసారి కిందపడి పోయిందని వెంటనే కాగజ్ నగర్ ప్రజాకేర్ ఆసుపత్రికి తరలించమని అక్కడి నుండి మా హెడ్ ఆఫీస్ కు సమాచారము ఇవ్వగా మెరుగైన చికిత్స అందించాలని కోరగా నిమ్స్ ఆసుపత్రికి తరలించారని తెలిపారు. మేము అందుబాటులో ఉండి విద్యార్థిని ఆదుకుంటామని భరోసా కల్పిస్తు, బాధ్యతగా వ్యవహారిస్తామని అన్నారు.

### నాటు సారాయి రవాణా చేస్తున్న వాహనం స్వాధీనం

### -- కాగజ్‌నగర్ ఎక్సైజ్ సీఐ

**చింతలమానేపల్లి, జనవరి 29, సూర్య మేజర్ న్యూస్** మండలంలోని లంబాడిహెట్టి గ్రామం నుండి నాటు సారాయి అక్రమంగా రవాణా చేస్తున్నారన్న నమ్మకమైన సమాచారం తో కాగజ్‌నగర్ ఎక్సైజ్ అధికారులు వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో 20 లీటర్ల నాటు సారాయి, నాటు సారాయి తరలిస్తున్న ఆటో వాహనం, మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు కాగజ్‌నగర్ ఇన్‌చార్జి ఎక్సైజ్ సీఐ పీ. లోభానంద్ తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి లంబాడిహెట్టి గ్రామానికి చెందిన లావుడే రవి పై కేసు నమోదు చేసినట్లు ఆయన వెల్లడించారు. ఈ దాడుల్లో ఎస్ఐ సురేష్, ట్రైనీ ఎస్ఐ కె. సుచరిత తో పాటు ఎక్సైజ్ శాఖ సిబ్బంది పాల్గొన్నారని తెలిపారు.



### కొనసాగుతున్న నామినేషన్ల పర్వం

**నస్పూర్, జనవరి 29, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల కార్పోరేషన్ కు సంబంధించి జిల్లా కలెక్టరేట్ భవనంలో గురువారం నామినేషన్ల పర్వం కొనసాగింది. మంచిర్యాల కార్పొరేషన్ కు సంబంధించి 60 డివిజనులకు పలు పార్టీల నుంచి గురువారం నామినేషన్లు వేశారు. ఎన్నికలలో బరిలో నిలిచేందుకు అభ్యర్థులకు ఏమేమి అవసరం ఉంటాయనే సందేహాలు నివృత్తి చేసేందుకు, బలపరిచే వారితో రావడంతో కలెక్టరేట్ కోలాహలంగా మారింది.

### మండలంలో రీ--సర్వే గ్రామసభలు

**సిరికొండ, జనవరి 29, సూర్య మేజర్ న్యూస్**

సిరికొండ మండలంలోని మూడు గ్రామాల్లో రీ--సర్వే నిర్వహణకు సంబంధించి అధికారులు గ్రామసభలు నిర్వహించారు. ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు పోచంపల్లి, లక్ష్మీపూర్--కే మరియు లక్ష్మీపూర్--బి గ్రామాల్లో రీ--సర్వే చేపట్టనుండగా, ఈ నేపథ్యంలో గురువారం పోచంపల్లి, లక్ష్మీపూర్--కే గ్రామాలకు సంయుక్తంగా పోచంపల్లి గ్రామంలో, లక్ష్మీపూర్--బి గ్రామంలో ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. గ్రామసభల్లో గ్రామ ప్రజలకు రీ--సర్వే విధానం, ల్యాండ్ రికార్డుల నవీకరణ, ఫిర్యాదుల స్వీకరణ, భూ వివాదాల పరిష్కారంపై అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ప్రభాకర్, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే ప్రభాకర్, మండల తహసీల్దార్, తుకారాం, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్, గణేష్, గ్రామ సర్పంచులు, విజయ్ కుమార్ , రీమ్మ సర్పంచ్ పెందుర్ జంగుబాయి గుణవంత్ రావ్, కన్నాపూర్ సర్పంచ్ సిడం బాలదేవి చంద్రకాంత్,ఉపసర్పంచ్ రాజు, గ్రామస్తులు పాండు పటేల్, మాజీ ఎంపీపీ పెందుర్ అమృత్ రావ్, శంకర్ పటేల్, రెవెన్యూ సిబ్బంది పంచాయతీ కార్యదర్శి స్వప్న, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ ఆనంద్ రావు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### భీష్మ ఏకాదశి సందర్భంగా, భగవద్గీత సత్సంగం

**నస్పూర్, జనవరి 29, సూర్య మేజర్ న్యూస్:**

భీష్మ ఏకాదశి 34 వార్షికోత్సవం సందర్భంగా, నస్పూర్ పట్టణం ఆర్కె 8 కాలనీ, గీతా ప్రశాంతి నిలయంలో, గురువారం శ్రీమత్ భగవద్గీత సత్సంగం, గీత పారాయణము నిర్వహించినారు. శ్రీకృష్ణుని అభిషేకము నవగ్రహాల అభిషేకము గణపతి అభిషేకము 3 హోమగుండాలచే విశ్వశాంతికై, గీత నిర్వహించడం జరుగుతుందని సత్సంగం అధ్యక్షులు గురువు దాసరి రాజేశం అన్నారు. 9 మంది దంపతులచే, 18 అధ్యాయాల తో, గీతా పారాయణం నిర్వహించినారు. అనంతరం ఆధ్యాత్మిక ఉపన్యాసము, తీర్థ ప్రసాద వితరణ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రచార కార్యదర్శి మారేపల్లి సారయ్య ఆర్కే 7 ఫిట్ సెక్రటరీ, కన్వీనర్ డిడి ప్రసాద్, కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

### ఉద్యోగానికి రాజీనామా చేసి

### మున్సిపల్ ఎన్నికల బరిలో గుర్రం శ్రావణి గౌడ

**బెల్లంపల్లి, జనవరి 29, సూర్య మేజర్ న్యూస్:**

ప్రభుత్వ వైద్య ఆరోగ్యశాఖలో హాజీపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని దొనబండ వెల్ నెస్ సెంటర్ లో ఎం ఎల్ హెచ్ పీ మెడికల్ ఆఫీసర్ గా పనిచేస్తున్న గుర్రం శ్రావణి తన ఉద్యోగానికి రాజీ నామనేసి ప్రత్యక్షంగా రాజకీయాల్లో వస్తున్నట్లు ఆమె ప్రకటించారు. గురువారం బెల్లంపల్లి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. మున్సిపల్ ఎన్నికల్లో గెలిచిన తర్వాత ప్రజాసేవ లక్ష్యంగా పనిచేస్తూ అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు. ఉద్యోగానికి రాజీనామా చేసి ప్రత్యక్ష రాజకీయాలకు వస్తున్న తనను బెల్లంపల్లి పట్టణ ప్రజలు ఆశీర్వదించాలని ఆమె కోరారు.